# మనిషిని సామాజిక వ్యక్తిగా మార్చేది పుస్తకమే

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

కరీంనగర్ బ్యూరో, మార్చి 6 (మనం న్యూస్): మనిషి సామాజిక వ్యక్తిగా మార్చేది పుస్తక పఠనమేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సోమవారం కరీంనగర్ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్సీ కవిత, మంత్రి సత్యవతి రాథోడ్ లకు కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌస్ వద్ద మంత్రి గంగుల కమలాకర్ స్వాగతం పలికారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ లోని జ్యోతి బాపూలే మైదానంలో నిర్వహిస్తున్న కరీంనగర్ పుస్తక మహోత్సవాన్ని ఎమ్మెల్సీ కవిత, మంత్రులు సత్యవతి రాథోడ్,గంగుల కమలాకర్ గార్లు సందర్శించారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శనలోని స్టాళ్ళను ఎమ్మెల్సీ కవిత పరిశీలించారు. అక్కడ ఉన్న మహిళలను,చిన్నారులను





కలిసి కాసేపు ముచ్చటించారు. వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు పుస్తకాలను మంత్రి గంగులకు చూపిస్తూ వీటిని చదువాలంటూ సూచించారు. ఏడు తరాల పుస్తకాన్ని చదివి తాను కన్నీటి పర్యంతమయ్యానని, మీరు కూడా తప్పకుండా ఈ పుస్తకాన్ని చదవాలని కవిత మంత్రి గంగులకు పుస్తకాన్ని అందించారు. పలు పుస్తకాలను కొనుగోలు చేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతీ ఏటా పుస్తక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయం అని, నిర్వాహకులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాస రచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన గురుకుల పాఠశాల చిన్నారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ విద్య పరీక్ష విజయవంతం

### జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్



కొమరం భీమ్ ఆసిఫాబాద్, మార్చి 6 (మనం న్యూస్): జిల్లాలో పర్యావరణ విద్య పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేటుకు సంబంధించిన మొత్తం 47 కళాశాలల్లో ఈ పరీక్ష జరిగినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రథమ సంవత్సరం జనరల్ 4,448 మంది విద్యార్థులకు గాను 4,144 మంది హాజరుకాగా, ఒకేషనల్ విభాగంలో 788 మందికి 676 మంది హాజరైనట్లు తెలిపారు. ఎథిక్స్ సమాధాన పత్రాలు తెలుపు రంగులో, పర్యావరణ విద్య సమాధాన పత్రాల బండిళ్లు ఆకుపచ్చ బండిళ్లను ఇంటర్ విద్య కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఇంటర్ బోర్డు నియమావళికి లోబడి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించి సంబంధిత నివేదికలు బోర్డుకు పంపించినట్లు తెలిపారు.

## అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో...

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 6 (మనం న్యూస్): అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా మాజీ అధికార ప్రతినిధి పి.సుజాత రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను స్థానిక ప్రెస్‌భవన్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తూ, ఆదర్శంగా నిలుస్తోన్న మహిళామణులను సన్మానించారు. వివిధ పాఠశాలల విద్యార్థినులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా విశేషంగా అలరించాయి. సమావేశానికి ముందు ఇటీవల మృతి చెందిన డాక్టర్ ప్రీతికి నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సుజాత రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేస్తూ, మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ హోదాల్లో ఉన్న వారిని ఒక్కతాటికి తీసుకువచ్చి సన్మానించడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జయశ్రీ, శశికాంత్ హాస్పిటల్ సుంకపాక స్వప్న, మహిళా పోలీస్ స్టేషన్ కౌన్సిలింగ్ మెంబర్ స్వరూప, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యాన్నందించిన బొమ్మ ఫౌండేషన్



సైదాపూర్, మార్చి 6 (మనం న్యూస్): సైదాపూర్ మండల గెర్రేపల్లె గ్రామానికి చెందిన వేముల అశోక్ ఇటీవల మరణించగా, ఉమ్మడి రాష్ట్ర మాజీ హౌస్‌ఫెడ్ చైర్మన్, నియోజకవర్గ బిజెపి నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఆదేశాల మేరకు బొమ్మ ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబానికి సోమవారం యాభై కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాజుల రమేష్, మండల ఉపాధ్యక్షుడు మునిగంటి సంతోష్, నాయకులు మోకిడి తిరుపతి , గుజాల సుధాకర్, దోకిడి రాజేశ్వర్రావ్ , బెల్లి మహేందర్, వేముల నాగర్జున, బెల్లి భుక్షపతి, మాడెపు రాహుల్, వంగ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి



జమ్మికుంట, మార్చి 6 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీరాములపల్లి మూల మలుపు వద్ద సోమవారం టివిఎస్ ఎక్సెల్ వాహనాన్ని ఇసుక ట్రాక్టర్ ఢీ కొట్టిన సంఘటనలో ఒక మహిళ మృతిచెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వేగంగా వస్తోన్న ఇసుక ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఇల్లందకుంట మండలం శ్రీరాముల పల్లికి చెందిన గుత్తికొండ తిరుపతమ్మ(40) మృతి చెందగా, గుత్తికొండ వెంకటేశ్వర్లు (30) తీవ్ర గాయాలైనాయి. వెంకటేశ్వర్లను ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లు అతివేగంతో ప్రయాణం చేస్తూ ప్రజల ప్రాణాలను తీస్తున్న కూడా స్థానిక అధికార యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని గతంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగిన పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు గ్రామస్తులు ఆవేదన వెళ్లగక్కారు. ఇకనైనా అధికార యంత్రాంగం అధిక వేగంతో ప్రయాణిస్తున్న ఇసుక ట్రాక్టర్లను నియంత్రించకపోతే మరిన్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీరామ మానవసేవ వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ



ఇల్లందకుంట, మార్చి 6 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లం దకుంట మండల కేం ద్రంలోని శ్రీరామ మా నవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తోన్న వృద్ధాశ్రమా నికి జనగామ జిల్లా ఎంపిపిల ఫోరం అధ్యక్షులు, లింగాల ఘన్‌పూర్ ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి సోమవారం 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కౌశిక్ సాయి, రవిచందర్, నరేష్, హరీష్, రాజుపాల్గొన్నారు.

## శ్రీధర్‌బాబును విమర్శిస్తే సహించేది లేదు

### బిఆర్ఎస్‌లో కుమ్ములాటలను రాజకీయాలు చేస్తున్నారా..?

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రయ్య



రామగిరి, మార్చి 6 (మనం న్యూస్): జడ్పి చైర్మన్ పుట్ట మధు మెప్పు కోసం తమ నాయకులు, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుపై తప్పుడు విమర్శలకు పాల్పడితే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట చంద్రయ్య హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీలో నెలకొన్న కుమ్ములాటలను కప్పిపుచ్చుకునేందుకు ఆ పార్టీకి చెందిన కొంత మంది దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. సోమవారం స్థానిక ఐఎన్‌టియుసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చంద్రయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంపకాల్లో వచ్చిన విబేధాల కారణంగా బిఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయని, ఈ నేపథ్యంలోనే వాటిని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ నాయకులపై తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారన్నారు. బిఆర్ఎస్‌కు చెందిన ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యలు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డైరెక్షన్‌లో నడుస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకులుగా పేరుగాంచిన శ్రీధర్‌బాబుపై తప్పుడు ఆరోపణలకు పాల్పడితే జనం ఉమ్మేస్తారని చంద్రయ్య వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మంథని అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు కాటం సత్యం, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొప్పుల గణపతి, సహకార సంఘం డైరెక్టర్ బోగి లింగయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాధారెడ్డి, సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్, రామయ్య పల్లె సర్పంచ్ దేవుని రజిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, రైతు సంఘం అధ్యక్షులు ఉడుత శంకర్, పన్నూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, నాయకులు తులసి రామ్ గౌడ్, సిద్ధం రాం నారాయణ, వీణవంక శ్రీధర్, గౌరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కంప్యూటర్ కోర్స్ నేర్పండి

### సర్పంచ్ పల్లె ప్రతిమ



రామగిరి,మార్చి 06 మనం న్యూస్ : రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మహిళలకు కంప్యూటర్ కోర్సు నేర్పించాలని కోరుతూ సోమవారం కెవికె కోఆర్డినేటర్ అమనిగంటి శ్రీనివాస్‌కు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతి పత్రం అందజేశారు. నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలలో ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా కంప్యూటర్ కోర్సులు నేర్పాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,సెక్రటరీ పెండ్లి రమ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3,ఏపిఏ ఏరియాలో

### అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



రామగిరి,మార్చి 06 మనం న్యూస్ : మార్చి (బుధవారం) న సింగ రేణి సేవా సమితి ఆధ్వ ర్యంలో ఉదయం 11 గంటలకు జేఎస్టీయూ హెచ్ కళాశాల సెమి నార్ హాల్ నందు అం తర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగు తుందని,మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా ఇటీవల మహిళ ఉద్యోగులకు,సెంటీనరీకాలనీ మహిళలకు,లేడీస్ క్లబ్ మహిళలకు, జేఎస్టీయూహెచ్ విద్యార్థిని లకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వమించడం జరిగినదని,ఇందులో గెలుపొందిన వారికి బహుమతుల ను ఇవ్వడం జరుగుతుందని కావున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి వేడుకలను విజయవంతం చేయాలని ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీదేవి టీవీరావు తెలియజేశారు.

### ధూళికట్ట గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ఎలిగేడు,మార్చి 06 మనం న్యూస్ : ఎలి గేడు మండల పరిధిలో ని ధూళికట్ట గ్రామంలో సోమవారం రోజున గ్రామసభను నిర్వహిం చి ముందస్తుగా అంత ర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకలు కేక్ కట్ చేసి మహిళా అధికారులను సర్పంచ్ గొల్లె కావేరి సన్మానించారు. అనంతరం గ్రామస్థాయి మహిళా అధికారులను సర్పంచ్ గొల్లె కావేరి సన్మానించారు. అనంతరం గ్రామస్థాయి మహిళా అధికారులు,వార్డు సభ్యులు టీచర్స్‌తో హోళీ పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లె కావేరిభూమేష్‌తో పాటు మండల వైద్యాధికారి నిస్సాక్రిస్టినా, ఎంపీటీసీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## బెస్త కుంటలో ఉపాధి కూడిక తీత పనులు ప్రారంభం

### సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

రామగిరి,మార్చి 06 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని బెస్తకుంటలో సోమవారం ఉపాధి హామీ పథకం కింద పూడికతీత పనులను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ప్రారంభించారు. బెస్త కుంటతో పాటు,శ్రీరామ్ సాగర్ రెండు ఫీడర్ ఛానల్ లు,ఐదు ఫీల్డ్ ఛానల్ లలో పూడిక తీత పనులు మంజూరయ్యాయని తెలిపారు. సుమారు 8550 మ్యాన్ డేస్ మంజూరయ్యాయని ఆమె తెలిపారు. కెవికెలో 20,20,2 మీటర్లతో ఫామ్ ఫండ్ నిర్మాణం,గౌడ సంఘం,యాదవ సంఘంకు కేటాయించిన భూముల చుట్టూ బౌండరీ (రక్షక కవచం) తవ్వించాలని పనులకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందని ఆమె తెలిపారు. 2023-24వ సంవత్సరానికి ఈ పనులు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామంలో 934 జాబ్ కార్డ్స్ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధర్మల.రాజసంపత్,వార్డ్ సభ్యులు బొంగురాల రవి,కుంట సదాలక్ష్మి,సెక్రటరీ పెండ్లి రమ్య,ఫీల్డ్ అసిస్టెంట్ సందవేనా జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యే వికాసానికి పునాది

### పెద్దపల్లి డిఇవో మాధవి



సుల్తానాబాద్,మార్చి 06 మనం న్యూస్ : విద్యే వికాసానికి పునాది అని,విద్య ద్వారనే ఉన్నతంగా ఎదుగవచ్చని పెద్దపల్లి జిల్లా విద్యాధికారి మాధవి అన్నారు. సోమవారం రోజు సుల్తానాబాద్ పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగిన పదవతరగతి విద్యార్థుల పరీక్ష సన్నద్ధ కార్యక్రమంలో డిఇవో మాట్లాడుతూ విద్యే వికాసానికి పునాది అని,ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని,ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడు ఆ లక్ష్యసాధన కష్టతరమైనంది కాదు అని,తన శక్తిని వినియోగించుకున్నట్లైతే సాధ్యం కానిది ఏమి లేదని అన్నారు. జిల్లాలో తాము విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధకు ప్రాధాన్యతనిస్తున్నమని, విద్యార్థుల మానసిక,సాంఘీక సమస్యలు తెలుసుకొని వారికి భరోసా కల్పిస్తున్నామని,అందుకు ఒక్కో ఉపాధ్యాయుడికి పాఠశాలలోని కొద్ది మంది చొప్పున విద్యార్థులను దత్తత చేశామని, అలా దత్తత కు స్వీకరించిన ఉపాధ్యాయులు ఆ విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ కనబరుస్తారని,గత విద్యా సంవత్సరం తాము ఉత్తీర్ణతపైనే కాకుండా ఉత్తమ ఫలితాలపై దృష్టి సారించామని, ఉత్తమ జీపిఏలు లక్ష్యంగా పాఠశాల ఉపాధ్యాయులచే ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించామని,అత్యధిక విద్యార్థులు నాణ్యమైన ఫలితాలు సాధించారని,ఈ విద్యా సంవత్సరం ఉదయం,సాయంత్రం పదవతరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని,విద్యార్థుల్లో ప్రేరణ కల్పించడానికి సైకాలజిస్టులచే ఇలాంటి సన్నద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ఈ తరగతులు విద్యార్థుల్లో భరోసాను నింపుతాయని అన్నారు. అంతకు ముందు పరీక్షల్లో భయంను పొగొట్టడం,చదువుపై ఆసక్తిని పెంపొందించడం అనే అంశాలపై ప్రముఖ మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు బొట్ల రామస్వామి విద్యార్థులకు టెక్నిక్ లను నేర్పించారు. ముఖ్యంగా పదవతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నదం అయ్యేలాగా వారిలో ఆత్మస్థైర్యాన్ని ప్రోగుచేసే విధంగా మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డా.షేక్,ఎంఇవో టి.సురేందర్,నోడల్ అధికారులు శశికాంత్‌రెడ్డి, ఆగయ్య, మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు బి.రామస్వామి,మూల మహేందర్‌రెడ్డి, సిఆర్‌పి సదానందం, రాంచంద్రం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు పలు సూచనలు

### ఏఐసీసీ కార్యదర్శి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




మంథని,మార్చి 06 మనం న్యూస్ : మంథని పట్టణంలోని నృసింహ శివ కిరణ్ గార్డెన్‌లో మన ఊరు మన కోచింగ్ సెంటర్ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్స్ కోచింగ్ లో ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాల ఈవెంట్స్ క్వాలిఫై అయ్యి మైన్స్ ఎగ్జామ్ కోసం సిద్ధంగా ఉన్న అభ్యర్థులకు పీజేఆర్ జనార్ధన్ రెడ్డి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోమవారం నృసింహ శివకిరణ్ గార్డెన్‌లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు సలహాలు,సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు గ్రాండ్ టెస్ట్ మోడల్ పేపర్ స్టూడెంట్ కు అందజేశారు. ఈ సందర్భంగా మంథని ఎమ్మెలే శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్ కు పోలేని వాళ్ళు,ఆర్థిక స్థోమత, సౌకర్యాలు లేని వాళ్ళ కోసం సుమారు వెయ్యి మందికి ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. కొద్ది రోజుల్లో మంథని ప్రజలకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని దీనికి సంబంధించిన సాఫ్ట్ వేర్ రెడీ ఆవుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పనికి రాని మాటలు పట్టించుకోకుండా,లక్ష్యంతో విద్యార్థులు ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మంథని ప్రాంతం సరస్వతి నిలయంగా మారాలన్నారు. చదువు ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలని మంచి,చెడు తెలుసుకోని స్వశక్తితో జీవించవచ్చునని తెలిపారు. ఏ రాజకీయాలు అవసరం లేదని మన లక్ష్యం చదువు,ఉద్యోగం సాధించాలనే ఆలోచనతో ముందుకు వెళ్ళాలని మంథని ఎమ్మెల్యే దుద్దుల శ్రీధర్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఎస్సీ సెల్,మైనార్జీ సెల్;బీసీ సెల్,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి లైన్స్ క్లబ్ ఆర్థిక సాయం




రామగిరి,మార్చి 06 మనం న్యూస్ : రామగిరి మండలం కల్వచెర్ల గ్రామంలో కన్నూరి దేవయ్య రెండవ కూతురు కోమలత వివాహం సంద ర్భంగా కల్వచర్ల గ్రామ సర్పంచ్ పద్మా వెంకట రమణారెడ్డిని సంప్రదించగా ఆర్థికంగా సాయం చేయాలని అడగగా,వారు లైన్స్ క్లబ్ సెంట్ కాలనీ వారికి తెలియపరచగా సింగరేణి కార్మికుడు ఓసిపి-2 లో ఆపరేటర్‌గా పనిచేస్తున్న కున్ సోతు కృష్ణ నాయక్ క్వింటలు బియ్యము మూడు కిలోల కందిపప్పు రెండు కిలోల నూనె అందజేశారు. సుమారు 5116,లైన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి 3000 రూపాయలు నగదు లైన్స్ క్లబ్ సభ్యుడు గడ్డం శ్రావణ్‌కుమార్,ఎస్సీ లైజన్ ఆఫీసర్ అమ్మాయికి వెండి,మట్టేలు సోమవారం వారి కుటుంబానికి లైన్స్ క్లబ్ తరపున అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అద్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్,ఆర్గనైజర్ టీవీ సురేష్‌బాబు,ఇరువురాల సంతోష్,రేండ్ల కుమార్,స్వామి పాల్గొన్నారు. వారి యొక్క కుటుంబం లైన్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బెదిరింపు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ దూరం

### - ఎస్సీ,ఎస్టీల బలమే కాంగ్రెస్ పార్టీ

### - బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య



మంథని,మార్చి 06 మనం న్యూస్ : బెదిరింపు రాజకీయాలకు రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు దూరంగా ఉంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య అన్నారు. ఆర్ఎస్ పార్టీలో నాయకుల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల ఆమె భర్తకు సొంత పార్టీ నాయకుల నుండే ప్రాణహాని ఉందని వారు స్వయంగా పత్రికాముఖంగా చెప్పడం బిఆర్ఎస్ పార్టీకి సిగ్గుచేయని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చడానికి బిఆర్ఎస్ నాయకుడు శంఖేష్ ,రవీందర్,శ్రీధర్ బాబుపై నోటికి వచ్చినట్లు మాట్లాడడాన్ని వారు ఈ సందర్భంగా ఖండించారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధు అరాచకాలు పెరిగిపోతున్నాయని ప్రజలు ఇదంతా గ్రహిస్తున్నారని వారు పేర్కొన్నారు. కమాన్‌పూర్ మండల బిఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణ బెదిరింపులకు పాల్పడుతూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నాడని వారు ఆరోపించారని బహుజనవాదాన్ని వాడుకుంటూ వారినే అనుగ్రక్కుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని రాకేష్,మంథని యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు పెంటరి రాజు,ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు బండారి ప్రసాద్,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మంతెన సురేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లైనెట్టి రాజు,గాజుల నిఖిల్,పానగంటి నరేష్,సందీప్,తదితరులు పాల్గొన్నారు.